తొర్రూరులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

అభివృద్ధి అంటే బీఆర్ఎస్

- అబద్ధాలు అంటే కాంగ్రెస్, బీజేపీ
- ఆ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయింది
- మాజీ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, మే 9: కారు గుర్తుకు ఓటేసి ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపిద్దామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర్ గార్డెన్‌లో మున్సిపాలిటీలోని 3,4,5,6,7,8, తిరుమల గార్డెన్‌లో 1,2,9,10 వార్డులు, డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో 11,12,13, 14,15,16 వార్డులు, మండలంలోని అమ్మాపురం, చీకటాయపాలె గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని, అబద్ధపు హామీలు చెప్పే కాంగ్రెస్, బీజేపీపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. భవిష్యత్ అంతా బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అబద్ధాల హామీలు, అసత్యాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ చర్చ పెట్టాలన్నారు. ప్రశ్నించే గొంతుక, ఉద్యమకారుడు, ఎలాంటి మోసాలు తెలియని సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య, అమ్మాపురం ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, చకిలేల మణిరాజ్, తేరాల సోమన్న, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

పెద్దవంగర: పోచారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

'కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మరు'

పెద్దవంగర, మే 9 : కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, గ్రామ అధ్యక్షుడు కూకట్ల వీరన్నయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దవంగర, పోచారం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు సుధీర్‌కుమార్, సంజయ్, శంకర్‌నాయక్, యాకన్నయాదవ్, బాలు, వెంకన్న, భిక్షపతి, అనుదీప్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మరిపెడ బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు హామీని స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని కొమ్మరాజుల నందిని, వయస్సు : 19సం॥లు, తండ్రి : సర్రయ్య (లేటు),వృత్తి : టైలర్, నివాసం : ఇ.నెం. 2-27, జంగిలిగొండ గ్రామం, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇవ్వటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

జంగిలిగొండ గ్రామపంచాయితీ, మండలం, మండల పరిషత్తు మహబూబాబాద్ జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి పరిధిలో గల జంగిలిగొండ గ్రామ పంచాయితీలోని ఇంటి నెం. 2-27 నకు చెందిన గృహం RCC గృహ విస్తీర్ణము : 539.90 చ॥పీట్లు, డాక్యుమెంట్ నెంబర్ : 1150/2024, గృహముతో సహ మొత్తం ఖాళీ స్థల విస్తీర్ణము : 260.33చ॥గ॥ సమము 217.67 చ॥మీ॥ గల స్థిరాస్తినకు హద్దులు : తూర్పు : ప్రహాజుద్ రోడ్డు, పడమర : కొమ్మరాజుల సోమయ్య గారి స్థలము, ఉత్తరం : కొమ్మరాజుల సోమయ్య గారి స్థలము, దక్షిణము : కొమ్మరాజుల ఉప్పలయ్య గారి స్థలము

దండా సుధాకర్‌రావు
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

ఇనుగుర్తి: ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్.

గూడూరు: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీరవెల్లి

ప్రచార హోరు

- ఊరూరా ఉధృతంగా బీఆర్ఎస్ ప్రచారం
- కవిత గెలుపే లక్ష్యంగా ఇళ్లిళ్లూ తిరుగుతున్న నేతలు
- కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి చూసి ఓటెయ్యాలని విజ్ఞప్తి

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత తరపున ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ.., బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని సూచిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

మహబూబాబాద్ రూరల్: బేతోలు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి: బంచరాయితండాలో మాట్లాడుతున్న బజ్జూరి పిచ్చిరెడ్డి

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

ఇనుగుర్తి, మే 9 : మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని లాలుతండా లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కవితను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఎంపీటీసీ పింగిలి రజితాశ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు చంద్రయ్య, వీరూనాయక్, నరేందర్ ఉన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

గూడూరు, మే 9 : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలిస్తేనే ఈ ప్రాంత ప్రజల హక్కులు సాకారమవుతాయని రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు. గురువారం వారు స్థానిక నాయకులతో కలిసి అయోధ్యపురం, నాయకపల్లి, తీగలవేణి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో లోక్‌సభ ఎన్నికల్లో అధిక సీట్లు సాధిస్తేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మన్మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, తులసీరాం, వీరమల్లు, భిక్షపతి, కొమ్మాలు, మల్లయ్య, మల్లేశ్, రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పేదలను మోసం చేస్తున్న కాంగ్రెస్

మహబూబాబాద్ రూరల్, మే 9 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ పేదలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ బేతోలు గ్రామ ఇన్‌చార్జి షేక్ ఖాదర్‌బాబా అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవిత గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు బేతోలు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరికీ అందుబాటులో ఉండే కవితను మళ్లీ గెలిపించి పార్లమెంట్‌కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి సంతోష్, మధుకర్, ఎల్లయ్య, యాకూబ్‌పాషా, వెంకన్న, గౌస్, జిలానీ, ఉపేందర్, రఫీ, వరుణ్ పాల్గొన్నారు.

కవితను గెలిపించాలి

కురవి, మే 9 : బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత గెలిస్తేనే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలవుతాయని జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. కురవి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచార సరళిని ఆయన పరిశీలించారు. బంచరాయితండాలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ ఇంటి పార్టీని గెలిపిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి, మాజీ ఎంపీపీ గుడిబోయిన రాంచద్రయ్య, యూత్ మండల అధ్యక్షుడు బానోత్ రమేశ్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం, మే 9: పార్లమెంట్‌లో తెలంగాణ హక్కులపై మాట్లాడాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీశ్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురం రాజమణి, గుగులోత్ వీరూనాయక్, ముత్యాల శివకుమార్, మహ్మద్ రఫీ, తరాల సంపత్, పాయిరాల శరత్‌యాదవ్, రేణుకుంట్ల సుధాకర్, మిట్టగడుపుల మహేందర్, రాజేశ్ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట, మే 9 : మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ అన్నారు. గురువారం మండలకేంద్రంతోపాటు పడమటిగూడెం, కొమ్ముల వంచ, రామన్నగూడెం, గోపతండా, వస్రంతండా, పెద్దనాగారం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కవిత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నర్సయ్య, సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, రమేశ్, బిక్షంరెడ్డి, లక్ష్మి, వంశీ, రవీందర్‌రెడ్డి, రామన్న, సోమన్న పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్, మే 9 : బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మథరావు సూచించారు. గురువారం ఆయన తోడేళ్లగూడెంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేవారు. ఆయన వెంట నాయకులు తాళ్లూరి సతీశ్, భూమా రమేశ్ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల, మే 9: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కోరారు. గురువారం మండలం కేంద్రం, పుల్లూరు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేశ్, నాయకులు పానుగంటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కులేదు

నెల్లికుదురు, మే 9 : ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీకి ఓటడిగే హక్కు లేదని జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వారు కాస్యతండా, దుర్గాభవాని తండా, పీన్య, భగ్న, రామోజీ తండా, బ్రాహ్మణకొత్తపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కవితను బారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కవితను ఆశీర్వదించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, భూక్యా బాలాజీనాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, మాజీ సర్పచ్‌లు నవీన్‌రావు, బుజ్జీ వెంకన్న, బిక్కూనాయక్, మాన్‌సింగ్, పులి రామచంద్రు, ఆకుల జగ్గయ్య, సొసైటీ వైస్ చైర్మన్ బాలాజీనాయక్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

దంతాలపల్లి, మే 9: మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఎంపీగా కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కార్యకర్తలతో కలిసి మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో, దంతాలపల్లిలో యూత్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు పాల్గొన్నారు.



కేసముద్రం: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నర్సింహులపేట: కొమ్ములవంచలో ప్రచారం..

డోర్నకల్: తోడేళ్లగూడెంలో ప్రచారం..

గార్లలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నెల్లికుదురు : వస్రంతండాలో..

దంతాలపల్లి: పెద్దముప్పారంలో..

పీహెచ్‌సీ తనిఖీ

కురవి, మే 9 : కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి గురువారం తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్, ఆరోగ్య మహిళా రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్‌తోపాటు ఇతర రికార్డులను పరిశీలించారు. నార్మల్ డెలివరీ వల్ల కలిగే లాభాలను మహిళలకు వివరించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష, డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, ఎస్‌వీవో శ్రీనివాస్, డాక్టర్ విరాజిత పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కేసముద్రం,మే 9: మండలంలోని చెరువుముందుతండాకు చెందిన డీలర్ వాంకుడోత్ రాజు మృతిచెందగా గురువారం ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, నాయకులు నీలం దుర్గేశ్, జాటోత్ హరీశ్‌నాయక్, శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, రమేశ్, బాలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

నర్సింహులపేట, మే 9 : పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వర్తించాలని తహసీల్దార్ నాగరాజు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, తాగునీటి వసతి, దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, పీజీ హెచ్ఎం రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

ఇనుగుర్తి,మే 9 : ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన మండలంలోని తార్‌సింగ్‌తండా పరిధిలోని బావోజీతండాలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. తండాకు చెందిన నూనావత్ ఉమ్ల పశుగ్రాసం నిమిత్తం 4 ఎకరాల పొలంలోని గడ్డిని కుప్పగా పేర్చాడు. ప్రమాదవశాత్తు అంటుకొని పూర్తిగా కాలిబూడిదైంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

గూడూరు, మే 9 : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో బుధవారం రాత్రి జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గంప సౌమితేశ్(26) బుధవారం రాత్రి నిద్రించడానికి ఇంటి డాబాపైకి వెళ్లాడు. బలంగా వీచిన గాలులకు సమీపంలో ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లు సౌమితేశ్‌కు తగిలి షాక్‌తో కిందపడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. అతడి తండ్రి యుగేంధర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'

బయ్యారం, మే 9: ఏజెన్సీలో 'పెసా' చట్టం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షుడు పూణెం శ్రీనివాస్ గురువారం హైదరాబాద్‌లో ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్‌కుమార్‌ను వినతి పత్రం అందజేశారు. కొంతమంది రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలను అమలు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధనసరి రాజేశ్, కార్యదర్శి మంకిడి సురేశ్, చింత శ్రవణ్, చీమల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశం వాయిదా

నెల్లికుదురు, మే 9 : మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి ప్రకటించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల విధుల నేపథ్యంలో అధికారులు గైర్హాజరైనందున వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. తిరిగి ఎన్నికల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, ఎంపీడీవో బాలరాజు, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్, ఎంపీటీసీలు వాణి, గుట్టయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు రహమాన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నర్సింహులపేట/చిన్నగూడూరు, మే 9: ట్రాక్టర్‌పై నుంచి పడి చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన ఘటన చిన్నగూడూరు మండలంలో జరిగింది. స్థానికులు, ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. చిన్నగూడూరు మండలం మగోరిగూడెం గ్రామానికి చెందిన సదినం సందీప్ (23) గత నెల 27న నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలోని ఆకేరు వద్దకు ట్రాక్టర్‌లో ఇసుక నింపేందుకు వెళ్లి, తిరిగి అదే ట్రాక్టర్ ఇంజిన్‌పై కూర్చొని వస్తుండగా, జారి కిందపడ్డాడు. అతడిపై నుంచి ఇసుక ట్రాలీ టైరు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. సందీప్ మామ మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

తూ తూ మంత్రంగా మండల సభ

తొర్రూరు, మే 9: డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు గైర్హాజరయ్యారు. పలువురు ఆలస్యంగా వచ్చారు. ఎంపీటీసీలు సమావేశంపై ఆసక్తి చూపకపోగా కేవలం సంతకాలకే పరిమితమయ్యారు. దీంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. ప్రజాప్రతినిధులకు అధికారులు సకాలంలో సమాచారం అందించలేదని, వారంలో తిరిగి నిర్వహించాలని వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో జరిగిన పనులపై సమీక్ష నిర్వహించి సమావేశాన్ని ముగించారు. హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఎంపీడీవో సిలార్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్, ఎంపీటీసీలు డొనుక ఉప్పలయ్య, ముద్దం విక్రంరెడ్డి, ధర్మారపు కిరణ్, పల్లె దేవమ్మ, కుంభం సుకన్యారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అంకూస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **MEGHANI AMINMOHAMMED BADRUDINBHAI** (New name) previously called **MEGHANI AMINMOHMAD BADRUDDIN** (Old name). S/o **MEGHANI BADRUDDIN CHATURBHAI** R/o., H.no: 8-10-64/1, Masoom Ali Street, Opp: Dr Bachu Muralikrishna Hospital, Girmajipet, Warangal, District -506002, TELANGANA solemnly declare.
NTW-17042

CHANGE OF NAME

★I, the undersigned **MOHAMMAD RABBANI** (New Name), S/o. **Mohammed Abdul Nabi** previously called **MOHAMMED RABBANI** (Old Name) H.No. 3-4-248/4, New Raipura, Hanamkonda, Hanumakonda Dist., Telangana State- 506 001, INDIA,and solemnly declare.
NTW-17041

CHANGE OF NAME

★I, the undersigned **SHAIK FAREETH** (New name) previously called **SHEIK FAREETH** (Old name) S/o. **MOHAMMAD YOUSUF** R/o., H.No. 19-10-299/1A, Shambhunipet, Khila Warangal, Warangal Dist - 506 005, Telangana, India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, **GUGULOTH SAHASRA** (Old Name), D/o. **GUGULOTH BABULAL** R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as **GUGULOTH VEDANSHIKA** (New Name) D/o **GUGULOTH BABULAL.**
NTW-5696

CHANGE OF NAME

★I, **GUGULOTH SRITHIKA** (Old Name), D/o. **GUGULOTH BABULAL** R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as **GUGULOTH ANVIKA** (New Name) D/o **GUGULOTH BABULAL.**
NTW-5696

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మరిపెడ మండలం బాల్నిధర్మారంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

- కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే అంతా అస్తవ్యస్తం
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- కవితను గెలిపించాలని పిలుపు

మరిపెడ, మే 9 : కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని బాల్నిధర్మారం, ఎర్జర్ల, బీచ్‌రాజుపల్లి, ఎల్లారిగూడెం, అబ్బాయిపాలెం, గాలివారిగూడెం, వీరారం, దంటకుంటతండా తదితర గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడంలో చతికలబడిందన్నారు. రూ.4వేల పింఛన్, రూ. 2500 గృహజ్యోతి, తలం బంగారం, రూ.2లక్షల రుణమాఫీ తదితర హామీలు నేటికీ అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో రైతులు, మహిళలు నీళ్ల కోసం అరిగోస పడుతున్నారని మండిపడ్డారు. కవితను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్చుత్ రావు, ఎంపీపీ గుగులోత్ అరుణనారాంబాబు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, రవీంద్రనాయక్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణ, ప్రభాకర్, పద్మ, మునేశ్, నారాయణ పాల్గొన్నారు.

అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్

రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ

తొర